క్లుప్తంగా

పీఎంజేజేబీవై పేదలకు ఒక వరం



ఆర్థిక సహాయం అందచేస్తున్న బ్యాంక్ మేనేజర్

శిరివెళ్ల: పీఎంజేజేబీవై (ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన) పేదలకు ఒక వరమని స్టేట్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం పీఎంజేజేబీవై పథకం కింద శ్రీవల్లికి రూ. 2 లక్షల ఆర్థిక సహాయ చెక్కు అందచేశారు. ఆయన మాట్లాడుతూ యర్రగుంట్లకు చెందిన మెట్ల దేవమ్మ గత నెల 2వ తేదీన చర్చిలో ప్రార్థన చేస్తూ గుండెపోటుతో మరణించింద న్నారు. గతంలో ఆమె రూ. 436 ఇన్సూరెన్స్ చెల్లించిందన్నారు. ఆమె నామిని శ్రీ వల్లికి ఆర్థిక సహాయ చెక్కు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

28న మోడల్ ఈఏపీసెట్



మోడల్ ఎఫ్‌సెట్ పేపర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

నంద్యాల(న్యూటౌన్): ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 28న ఆన్‌లైన్‌లో ఈఏపీసెట్, ఏప్రిల్ 29న ఆఫ్‌లైన్‌లో నీట్ మోడల్ టెస్ట్ నిర్వహిం చనున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎంఆ ర్‌నాయక్, రాజా అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో మోడల్ ఈఏపీ సెట్, నీట్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది ప్రముఖ విద్యావేత్త చేతుల మీదుగా మోడల్ టెస్టు పేపర్ తయారు చేయించడం జరుగుతుందన్నారు. ఆయా పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు మోడల్ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఆసక్తి గల విద్యార్థులు కింది నంబర్లను 8500303143, 7330929181 నంబర్లను సం ప్రదించాలన్నారు. శ్యాముల్, సాయి, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

పాడిపశువుల పెంపకం లాభదాయకం



పశువైద్యాధికారికి బహుమతి అందజేస్తున్న ఎంపీడీఓ

రుద్రవరం: పాడి పశువుల పెంపంక రైతులకు లాభదాయకమని వైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్ అన్నారు. పశు వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రం రుద్రవరం పశు వైద్యశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పశు వులు మనిషి జీవితంలో అంతర్భాగమన్నారు. మూగజీవాలకు అందజేస్తున్న వైద్యసేవలు, వాటి పెంపకంతో కలిగే లాభాల గురించి రైతు లకు వివరించారు. అంతకు ముందు ఎం పీడీఓ భాగ్యలక్ష్మి పశువైద్యాధికారి సేవలను మెచ్చి సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ నాయక్, మండల పరిషత్ ఏఓ సుబ్ర మణ్యం తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళికాంబాదేవికి ప్రత్యేక పూజలు



కాళికాంబాదేవి

నంద్యాల(వ్యవసాయం): పట్టణం లోని గాంధీచౌక్‌లో వెలసిన శ్రీకాళికాం బాచంద్రశేఖర స్వామి దేవస్థానం లో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూలవిరాట్‌కు ఉదయం సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం చేశారు. అనంతరం వివిధ రకాల పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ఆశీనులు గావించి ఆలయ ప్రాకారంలో ప్రదక్షిణలు చేప ట్టారు. చివరగా నవవిధ హారతులు ఇచ్చి భక్తు లకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం కాళీమాత సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మంలో ఈఓ లక్ష్మీనారాయణ, దేవస్థానం చైర్మన్ ఆరవేటి వాసు, విజయ్‌కుమార్, నరసిం హ, అంబరేష్, అర్చకులు సుబ్బాచారి, రాఘవేంద్రాచారి, సుబ్రమణ్యం శాస్త్రి తదిత రులు పాల్గొన్నారు.

కోలుకోలేక వృద్ధుడి మృతి

రుద్రవరం: ఆత్మహత్యకు యత్నించిన మం డల పరిధిలోని టి.లింగదిన్నెకు చెందిన ఓబ న్న(77)అనే వృద్ధుడు కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. ఇతను కొంత కాలంగా దగ్గు, ఆయాసంతో బాధపడేవాడు. ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స చేయించుకున్న తగ్గలేదు.దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఆయన గురువారం ఇంట్లో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి పోయాడు. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడ కోలుకోలేక ప్రాణాలు విడిచినట్లు పోలీ సులు తెలిపారు.

ఉగ్రవాదంపై కన్నెర్ర

- జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన వివిధ వర్గాల ప్రజలు
- టెర్రరిజంపై ఉక్కుపాదం మోపాలని ర్యాలీలు
- కొవ్వత్తులు వెలిగించి మృతులకు నివాళి



ఆళ్లగడ్డలో ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో నిరసన

ఆళ్లగడ్డ: కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవా దుల దాడిపై ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమ వుతోంది. టెర్రరిజంపై ఉక్కుపాదం మోపాలని ముక్తకంఠంతో నినదిస్తున్నారు. మృతులకు నివాళు లర్పిస్తూ సానుభూతిని వ్యక్తం చేస్తున్నారు. అమ యాక ప్రజలపై ఉగ్రవాదుల దాడిని ముస్లిం సం ఘాలు ఖండించాయి. ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని శుక్రవారం పట్టణం లోని పాత మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చి అనంతరం అక్కడి నుంచి నాలుగురోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇస్లాంలో హింసకు తావులేదన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ జాఫర్ సాధిక్, అమీర్ బాషా ఉన్నారు.

హ్యూమన్‌రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ ఆధ్వర్యంలో

హ్యూమన్‌రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ ఆధ్వర్యం లో కొవ్వత్తుల ప్రదర్శన నిర్వహించారు. స్థానిక కార్యాలయంలో ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. మరోసారి దేశంలో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ జోన్ లీగల్ అడ్వైజర్ గౌస్, న్యాయవా దులు పాల్గొన్నారు

ఉగ్రవాదంపై కఠినంగా వ్యవహరించాలి

గోస్పాడు: అమాయక ప్రజలను చంపిన ఉగ్రవా దుల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ అన్నారు. నంద్యాల పట్టణంలో ఐఎంఏ ఆధ్వర్యంలో శుక్ర వారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్ర వాదుల దాడిని పిరికిపంద చర్యగా అభివర్ణిం చారు. దుశ్చర్యలకు పాల్పడే ఉగ్రవాదులను ఉక్కు పాదంతో అణచివేయాలన్నారు. హిందూ, ముస్లిం ప్రజల మధ్య ప్రతీకార భావాలను రేకె త్తించి దేశంలో అల్లర్లు సృష్టించాలనే కుట్రలు జరుగుతున్నాయన్నారు. మతసామరస్యం, జాతీయ సమైక్యత మనందరి ఆదర్శ నినాదం కావాలన్నారు. డాక్టర్లు మధుసూదనరావు, నం ద్యాల ఐఎంఏ అధ్యక్షుడు సహదేవుడు, పనిల్ కుమార్, మధుసూదన రెడ్డి, అనిల్ కుమార్, వసుధ రాణి, వినోద్, హరిత పాల్గొన్నారు.



హ్యూమన్‌రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన



టెర్రరిజంపై ఉక్కుపాదం మోపాలని నినదిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

నంద్యాల(న్యూటౌన్): జమ్ముకాశ్మీర్‌లో జరిగిన ఉగ్ర వాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివయ్య, రామచంద్రా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలోవారు మాట్లాడుతూ యాత్రికులపై ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య అన్నారు. మన దేశ ఐక్యత, సమగ్రతను దెబ్బతీసే కుట్ర జరుగుతుందన్నారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు వీరేశ్వరరెడ్డి, జాకీర్‌హుసేన్, రమేష్, మధు, పుల్లయ్య, ఇద్రూస్‌బాషా, రాజేష్ పాల్గొన్నారు.

ఉగ్రవాదాన్ని అణచి వేయాలి

నంద్యాల(వ్యవసాయం): కేంద్రప్రభుత్వం ఉగ్రవా దాన్ని పూర్తిగా అణచివేయాలని భారత అసోసియే షన్ నాయకులు హుస్సేన్ బాషా , రామచంద్రా రావు, రావినూతుల దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం బార్ కార్యాలయంలో ఉగ్రదాడిలో మర ణించిన వారికి నివాళులర్పించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ అమాయక పౌరులను మతం పేరుతో పొట్టన పెట్టుకోవడం హేయమైన చర్య అన్నారు. కార్యక్రమంలో సీనియర్, జూనియర్ నాయవాదులు పాల్గొన్నారు.



ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

చిత్తడి నేలల పరిరక్షణకు చర్యలు చేపట్టండి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

గోస్పాడు: చిత్తడి నేలలను గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వెట్ ల్యాండ్ (చిత్తడి నేలల పరిరక్షణ) కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న చిత్తడి నేలల గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 519 చిత్తడి నేల లను గుర్తించి వాటిని గ్రౌండ్ ట్రూతింగ్ కూడా చేయడం జరిగిందన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్‌ఓ రాము నాయక్, డీఎఫ్‌ఓ నాగమునేశ్వరి, ఆర్‌డీఓలు, జిల్లా అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

రామకృష్ణ పీజీ కళాశాలలో నేడు జాబ్ మేళా

నంద్యాల(న్యూటౌన్): పట్టణంలోని ఎస్‌బీఐ కాల నీలో ఉన్న శ్రీరామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కేజీబీవీ సుబ్బయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కళాశా లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ పరిసర ప్రాంతాల నిరుద్యోగ విద్యార్థులు జాబ్ మేళాకు హాజరు కావా లన్నారు. 8 బహుళజాతి కంపెనీలు హెచ్‌డీఎఫ్‌సీ, టాటాట్రెండ్, పేటీఎం, తదితర కంపెనీలు హాజరవుతున్నట్లు తెలిపారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, బీటెక్, ఎంటెక్, ఫార్మ నర్సింగ్‌లలో 2018 నుంచి 2024 సంవత్సరం వరకు విద్యార్హత పొందిన వారు అర్హులన్నారు. ఎంపికైన విద్యార్థులకు సంవత్సరా నికి రూ.2 లక్షల నుంచి రూ.4లక్షల వరకు జీతం ఉంటుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవా లన్నారు. విద్యార్థులు ఆధార్ కార్డు, విద్యార్హత జిరాక్స్ కాపీలు, రెండు ఫొటోలతో హాజరు కావాల న్నారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు ఇంతి యాజ్ అహమ్మద్, కుమార్, సంపత్‌కుమార్, తదిత రులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమం



మేడే వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

నంద్యాల(న్యూటౌన్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, ఉద్యోగ, రైతు, ప్రజా వ్యతి రేక విధానాలపై ఉద్యమించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.శంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి చౌడప్ప అధ్యక్షతన 139వ మేడే వాల్‌పోస్టర్లు విడు దల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కార్మికులను పరిశ్రమల యజమానుల కట్టుబానిసలుగా మార్చే లేబర్ కోడ్‌ను తక్షణమే రద్దు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ వర్కర్లను రెగ్యులర్ చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వరం గ పరిశ్రమలను ప్రైవేటీకరణ ఆపాలని, పరిశ్రమల పరిరక్షణకై ఉద్యమించాలని పేర్కొన్నారు. కార్యక్ర మంలో పీడీఎస్‌యూ నాయకులు రాంబాబు, అఖిల భారత రైతు సంఘం నాయకులు ఆనంద్, రఫీ, పఠాన్, యాకూబ్, కలాంబాషా, తదితరులు పాల్గొన్నారు.

యాచకురాలి మృతదేహం అప్పగింత

కోవెలకుంట్ల: కోవెలకుంట్లలో మృతి చెందిన యాచకురాలి మృతదేహాన్ని శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేసినట్లు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు. ముద్దాస్ పుల్లమ్మ(60) కొన్ని నెలల నుంచి స్థానిక పాండురంగస్వామి దేవాలయ సమీ పంలో భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. రాత్రి సమయాల్లో గుడి పరిసర ప్రాంతాల్లో నిద్రిం చేది. కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ కోలుకోలేక శుక్రవారం మృత్యు వాత పడింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వివరాలు ఆరా తీయగా మృతురా లిది ఆళ్లగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండలం రెడ్డిపల్లెగా గుర్తించారు. మృతురాలి కుమారుడికి సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు కోవె లకుంట్లకు వచ్చి మృతదేహాన్ని తీసుకెళ్లినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



చిన్నవంగలి గ్రామంలో ఎండలోనే పసుపు కొమ్ములను ఏరుతున్న కూలీలు

సూర్య ప్రతాపం @42



పశుగ్రాసం తీసుకెళ్తుండగా ఎండ వేడిమికి తట్టుకోలేక పడిపోయిన వ్యవసాయ కూలీ



చాగలమర్రిలో ఎండ వేడిమిని తట్టుకోలేక చెట్టు కింద కూర్చొని పనిచేస్తున్న రైతు ఖాదర్‌బాషా

చాగలమర్రి: ఎండలు మండుతున్నాయి. భానుడి భగభగలకు ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కొద్ది రోజులుగా జిల్లాలో వడగాల్పుల తీవ్రత అధికంగా ఉంది. చాగలమర్రి మండలంలో గత మూడురోజులుగా అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమో దవుతున్నాయి. వరుసగా రెండు రోజుల నుంచి 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడంతో ప్రజలు ఉదయం 9.00 గంటలు దాటితే బయటకు రావడా నికి జంకుతున్నారు. దీంతో ప్రధాన రహదారులు, వీధులు నిర్మానుష్యంగా మారిపోతున్నాయి. మం డే ఎండలో పనిచేయలేక వ్యవసాయ కూలీలు, రైతులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. కొందరు వడదెబ్బకు గురవుతున్నారు. ఏప్రిల్ నెలలోనే ఈ విధంగా ఎండలు మండిపో తుంటే ఇక మే నెలలో పరిస్థితి ఎలా ఉంటుందోనని జనం భయాందోళన చెందుతున్నారు.



వడదెబ్బకు విద్యుత్‌స్తంభంపై నుంచి కిందపడిన పావురం

మలేరియా నివారణకు కృషిచేయాలి



ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్ఓ, వైద్యాధికారులు

గోస్పాడు: మలేరియా నివారణకు ప్రతి ఒక్కరూ కృ షి చేయాలని జిల్లా వైద్యా ఆరోగ్యశాఖాదికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. ప్రపంచ మలేరియా దినో త్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మలేరియా నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్ర వారం ఆయా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలోని సిబ్బంది డ్రైడే- ఫ్రైడే కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచిం చారు. మలేరియా వ్యాధి మంచినీటిలో పెరిగే ఆడ అనాఫిలస్ దోమ కాటువల్ల వస్తుందన్నారు. దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తి గత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం 'దోమలు అంతం - ఆరోగ్య శాఖ పంతం'అని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ సాయిబాబా నగర్ ఆర్చ్ వరకు సాగింది. కార్యక్రమములో జిల్లా అదనపు వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ శారద బాయి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ సుదర్శన్ బాబు, జిల్లా ప్రోగ్రామ్ మానిటరింగ్ అధికారి డాక్టర్ అంకిరెడ్డి, డాక్టర్ కాంతారావు నాయక్, వైద్యాధికారులు భరత్ కుమార్, శ్రీజ, డెమో రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణతోనే మలేరియా దూరం

రుద్రవరం:దోమల నివారణతోనే మలేరియా దూరం చేయవచ్చని నర్సాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి బాబు అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం నర్సాపురం పీహెచ్‌సీలో మలేరియా జ్వరంపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబు మాట్లాడుతూ జ్వరం సోకగానే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. మలేరియా అని తెలిస్తే జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. మలేరియా సోకిందంటే చలి, వణుకు, ఒళ్లు నొప్పులతో విపరీతమైన జ్వరం, చమటలు పట్టడం వంటి లక్షణాలు ఉంటాయని చెప్పారు. అనంతరం దోమ కాటుకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.



నర్సాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



శిరివెళ్లలో వైద్యులర్యాలీ దృశ్యం

మలేరియా ప్రమాదకరం

శిరివెళ్ల: మలేరియా వ్యాధి ప్రమాదకరమైనదని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ముఖేష్ అన్నారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సంద ర్భంగా వైద్య సిబ్బంది ర్యాలీ చేశారు. ఆయన మాట్లాడుతు మలేరియా వ్యాధి దోమ కాటు వల్ల వస్తుందన్నారు. వ్యాధి సోకిన 10 రోజుల్లో చలి వణుకుతో కూడిన జ్వరం, తల నొప్పి, ఒళ్లు నొప్పులు వాంతులు కనిపిస్తాయన్నారు. లక్షణాలు కనిపించిన వెంటనే ఆరోగ్య కేంద్రం సిబ్బందితో చికిత్స చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ రాంమోహన్‌రెడ్డి,"సనూపర్ వైజర్ రవికు మార్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఇరువర్గాల దాడి

బొమ్మలసత్రం: నంద్యాల పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్టేషన్ సమీపంలో తమ స్థలం గురించి , తమ గురించి తప్పుడుగా కరపత్రాలను పంపిణీ చేస్తున్నారని శుక్రవారం ఇరువర్గాలు దాడిచేసుకు న్నాయి టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం వెనుక ఉన్న భూమిపై కొంత కాలంగా టీడీపీ కౌన్సిలర్ ఖండేశ్యామ్‌సుందర్ లాల్, బొగ్గరపు నాగరాజుల మధ్య వివాదం కొన సాగుతుంది. బొగ్గరపు నాగరాజుకు మద్దతుగా పట్టణానికి చెందిన వెంకటేష్‌బాబు స్థానిక ట్రాఫిక్ పోలీస్టేషన్ సమీపంలో కరపత్రాలు పం పిణీ చేపట్టారు. అందులో ఖండేశ్యామ్‌సుందర్ లాల్‌తో పాటు ఆయన స్నేహితులు, కుటుంబ సభ్యుల గురించి అసత్యాలు ప్రచారం చేశారన్న క్రమంలో వెంకటేష్‌బాబును నిలదీశారు. ఈనేప థ్యంలో ఇరువురు ఘర్షణ పడ్డారు. రెండు వర్గాల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

భక్తుల నిజాయితీ

మహానంది: మహానందీశ్వరుడి దర్శనార్థం వచ్చిన బెంగళూరు భక్తులు నిజాయతీ చాటుకున్నారు. కర్ణా టక రాష్ట్రం రంగంపేట్‌కు చెందిన రాజేశ్వరి, కుటుంబ సభ్యులు శుక్రవారం మహానందికి వచ్చారు. చిన్నకోనేరు వద్ద ఆమె తన 10 గ్రాముల తాళిబొట్టు గొలుసు పోగొట్టుకోగా బెంగళూరుకు చెందిన భక్తులకు దొరికింది. వారు హోంగార్డు కోటయ్యకు అందజేయగా ఆయన ఆలయ సూప రింటెండెంట్ అంబటి శశిధర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మైకుల్లో అనౌన్స్ చేయించి బాధితులిని పిలిపించి అప్పగించారు. నిజాయతీ చాటుకున్న భక్తులను అధికారులు, బాధితులు అభినందించారు.

హోరాహోరీగా బండలాగుడు పోటీలు



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎస్‌పీజీ చర్చి ఫాదర్ రెవ ఆర్ఏఈ సంజీవరాజ్

చాగలమర్రి: మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో ఎస్‌పీజీ చర్చి 2వ పునర్నిర్మాణ ప్రతిష్ఠో త్సవం (దోరల తిరుణాల)పురస్కరించుకొని శుక్ర వారం న్యూ కేటగిరీ విభాగంలో నిర్వహించిన ఎడ్ల పోటీలు హోరహోరీగా సాగాయి. చర్చి సంఘ పెద్దలు, డెండి షప్పర్డ్ యూత్, స్త్రీల మైత్రి కమిటీ, సండే స్కూల్ చిల్డ్రన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలను ఎస్‌పీజీ చర్చి ఫాదర్ రెవ.ఆర్ఏఈ సంజీ వ్‌రాజ్ ప్రారంభించారు. వివిధ జిల్లాల నుంచి సుమారు 11 జతల వృషభాలు పోటీల్లో పాల్గొ న్నాయి. వైఎస్సార్ జిల్లా అలంఖాన్‌పల్లె, నంద్యాల జిల్లా మల్లెల గ్రామాల (కంబైన్డ్)కు చెందిన వెంకట రామిరెడ్డి, షేక్ మహిమూన్‌లకు చెందిన వృషభరాజ ములు నిర్ణీత 20 నిమిషాల్లో 4,250 అడుగుల దూరం లాగి మొదటి బహుమతిగా రూ.50,000 అందుకున్నాయి. బాపట్ల జిల్లా, ఉప్పుమాగులూరు గ్రామానికి చెందిన రవిశంకర్‌రెడ్డి, నంద్యాల జిల్లా, వనికెందిన్నె గ్రామానికి చెందిన రాంచరణ్‌కు చెందిన వృషభరాజములు సమానంగా 4000 అడుగుల దూరం లాగి రెండో స్థానంలో నిలిచి రూ.40,000, నంద్యాల జిల్లా కొత్తపల్లెకు చెందిన వెంకట హరికకు చెందిన వృషభాలు 3638.07 అడుగులతో తృతీయ స్థానంలో నిలిచి రూ.30,000 నగదు, వైఎస్సార్ జిల్లా పోతురెడ్డిపల్లె గ్రామం కొండ సురేఖకు చెం దిన వృషభాలు నాలుగో స్థానంలో నిలిచి రూ.20,000, వైఎస్సార్ జిల్లా, బాలాయగారిపల్లె గ్రామానికి చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి వృషభాలు ఐదవ స్థానంలో నిలిచి రూ.10,000 గెలుపొందాయి. ప్రకాశం జిల్లా మర్రివేముల గ్రామానికి చెందిన బ్రహ్మానాయుడు వృషభాలు 6వ స్థానంలో నిలిచి రూ.5,000, నంద్యాల జిల్లా వనికెందిన్నే గ్రామానికి చెందిన గొల్లపల్లి రాంచరణ్ వృషభాలు 7వ స్థానం లో నిలిచి రూ.4,000 దక్కించుకున్నాయి. బండ లాగుడు పోటీలను వీక్షించేందుకు వచ్చిన వారికి సం ఘం పెద్దల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆర్గనైజర్స్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఇ.లక్ష్మీరెడ్డి, రమ ణారెడ్డి, మాజీ సాగునీటి సంఘం అధ్యక్షుడు శేకు రమేష్, మహబూబ్‌బాషా, సుబ్బారాయుడు, ప్రధా నోపాధ్యాయుడు సుజీవ్, దాతలు తప్పెట యోహన్, ఆనందరాజు, చిన్నమస్తానయ్య, వి.సాయినాథ్‌రెడ్డి, దేవప్రియం తదితరులు పాల్గొన్నారు.

స్పౌజ్ పింఛన్లకు దరఖాస్తులు

డోర్నిపాడు: స్పౌజ్ కింది పింఛన్ మంజూరుకు దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు ఎంపీడీఓ సావిత్రి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023 డిసెంబర్ 1నుంచి 2024 అక్టోబర్ 31 మధ్యలో పింఛన్ తీసుకుంటూ భర్త చనిపోయింటే భార్యకు వితంతు పింఛన్ ఇవ్వను న్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో లింక్ ప్రారంభమైందన్నారు. అర్హులు ఆధార్‌కార్డు, పింఛన్ పుస్తకం, రేషన్‌కార్డు, మరణ ధ్రువీకరణ పత్రం సమర్పించి ఆయా సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు.

- **నంద్యాల(అర్బన్):** భర్తలు చనిపోయిన భార్యలు పింఛన్‌కు దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఎంపీడీఓ సుగుణశ్రీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల మండలం లోని 17 గ్రామ పంచాయతీల్లో 118 మంది పింఛన్ తీసుకుంటూ మృ తి చెందారని, వారి భార్యలు పింఛన్ దరఖాస్తు చేసుకునేందుకు అవ కాశం ఉందన్నారు. భర్త ఆధార్ కార్డు, భార్య ఆధార్‌కార్డు, పింఛన్ పుస్తకం, రేషన్‌కార్డు, భర్త మరణ ధ్రువీకరణ పత్రం జిరాక్స్ కాపీలను తీసుకొని దరఖాస్తు చేసుకుంటే ఎన్టీఆర్ భరోసా పింఛన్ మంజూర వుతుందన్నారు.